

అన్నదానానికి విరాళం


కపిలేశ్వరపురం:అంగరలోని శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శాశ్వత అన్నదానానికి శనివారం మోటిపల్లి రామచంద్రరావు, కృష్ణవేణి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.25 వేల విరాళం అందజేశారు.



డెల్టాలకు నీరు విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజ్ నుంచి శనివారం తూర్పు డెల్టాకు 4,800, మధ్య డెల్టాకు 2,300, పశ్చిమ డెల్టాకు 7వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. భద్రాచలం వద్ద 11.60అడుగులకు నీటి మట్టం చేరింది.

పాదగయ క్షేత్రంలో పిండ ప్రదానాలు



మహాలయ అమావాస్య సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రమైన పిఠాపురం పాదగయలో శనివారం పిండ ప్రదానాలు చేయడానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాష్ట్రంలో శైవ క్షేత్రాల్లో ఒకటైన పాదగయకు ప్రత్యేకత ఉంది.

10లో

న్యూస్‌రీల్

కన్యకా పరమేశ్వరీదేవికి వెండి పల్లకి



వాసవీ మాతకు దాతలు తయారు చేయించిన 25 కిలోల వెండి పల్లకి

అమలాపురం టౌన్: అమలాపురం వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్ర మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఉత్సవాల సందర్భంగా పట్టణానికి చెందిన పచ్చిగోళ్ల ప్రభాకర రావు సహకారంతో పచ్చిగోళ్ల రామకృష్ణ, వాణి దంపతులు వాసవీ మాతకు వెండి పల్లకీని సమకూర్చారు. రూ.20 లక్షల విలువైన 25 కిలోల వెండితో పల్లకీని తయారు చేయించారు. ఉత్సవాల తొలిరోజైన ఆదివారం వాసవీ మాత అమ్మవారి సన్నిధిలో ఈ వెండి పల్లకీని దాతలు సమర్పించనున్నారని వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి సంఘ ఉత్సవ కమిటీ చైర్మన్ నందిపాటి శ్రీనివాస్ తెలిపారు. పట్టణ వైశ్య సంఘం నాయకుడు యెందూరి నాగేశ్వర రావు ప్రోత్సాహంతో అమ్మవారికి వెండి పల్లకీని సమకూర్చినట్లు దాతలు తెలిపారు. దాతలను పట్టణ వైశ్య సంఘ గౌరవాధ్యక్షుడు నంబూరి మూర్తిబాబు, అధ్యక్షుడు యెందూరి వెంకట్రామయ్య, కార్యదర్శి నంబూరి సత్యనారాయణ మూర్తి, కోశాధికారి తటవర్తి బంగారం తదితరులు అభినందించారు.

వైద్య రంగంలో సంస్కరణలు

హోం మంత్రి తానేటి వనిత



బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన హోం మంత్రి వనిత

తాళ్లపూడి: పేదలకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని మలకపల్లి గ్రామంలో నిర్మించే బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనానికి శనివారం మంత్రి వనిత శంకుస్థాపన చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మిస్తారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ వైద్య రంగంలో ఇప్పటికే ముఖ్యమంత్రి జగనన్న ఎన్నో మార్పులు తీసుకొచ్చారన్నారు. మలకపల్లిలో నిర్మించే బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌లో ఒక అత్యాధునిక ల్యాబ్, అడ్మినిస్ట్రేటివ్ భవనం ఉంటాయన్నారు. కొవ్వూరు డివిజన్‌లోని అన్ని పీహెచ్‌సీలకు సంబంధించిన ఆరోగ్య విషయాలనూ ఈ యూనిట్ నుంచి మానిటరింగ్ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, సర్పంచ్ రాపాక రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు సేవా సుభిక్ష

- స్వాములకు ఉచిత అన్నప్రసాదం
- మడిగా వండి, వడ్డిస్తున్న దాతలు
- పలు ఆలయాల్లో వందలాది మందికి ఉచితంగా భిక్ష



కొత్తపేట మండలం వాడపాలెం అయ్యప్పస్వామి ఆలయంలో భిక్ష చేస్తున్న అయ్యప్ప భక్తులు

కొత్తపేట: స్వామియే.. శరణమయ్యప్పా అంటూ అయ్యప్ప స్వామి భక్తులు 41 రోజుల మండల దీక్ష చేపట్టారు. 'మాలధారణం- నియమాల తోరణ'మైన అయ్యప్ప స్వామి మాల ధరించిన వారు కఠిన నియమాలు ఆచరించాల్సి ఉంటుంది. మాల వేసింది మొదలు దీక్ష పూర్తయ్యే వరకూ ఏకభుక్తం (ఒక్క పూట భోజనం) చేయాలి. ఇంట్లో అన్ని రోజులూ నియమాలతో ఆహారం తయారు చేయడం కుదరదు. దీంతో చాలా వరకూ బృందంగా ఏర్పడి స్వయంగా.. అలా కుదరని వారు ప్రత్యేకంగా మడిగా ఉండే వంట మనుషులతో ఉదయం, రాత్రి అల్పాహారం (వడి), మధ్యాహ్నం భోజనం (భిక్ష) తయారు చేయించుకుని స్వీకరిస్తుంటారు. కొందరు స్వామిపై భక్తితో మాల వేస్తారు కానీ మడిగా వడి, భిక్ష తయారు చేసుకునే అవకాశం ఉండదు. మరికొందరు వివిధ పనుల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. అటువంటి వారు భిక్ష లేక ఆ పూట ఉపవాసం ఉండే పరిస్థితి నెలకొంటుంది. అటువంటి వారి కోసం పలుచోట్ల అయ్యప్ప స్వామి భక్త కమిటీలు మాలధారుల సేవే లక్ష్యంగా మధ్యాహ్నం ఉచిత అన్నప్రసాదం అందజేస్తూ స్వామి సేవలో తరిస్తున్నారు. ఇలా జిల్లాలో చాలాచోట్ల సేవలు అందిస్తున్నారు.

- వాడపాలెం అయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతీ దేవి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలధారులకు ఉచితంగా భిక్ష వడ్డిస్తున్నారు. 2015లో స్థానిక గ్రామ పెద్దలతో పాటు 21 సార్లు అయ్యప్పమాల ధరించిన గురుస్వామి ననుబోలు సత్యనారాయణ ఈ ఆలయ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించారు. బొబ్బర్లంక- ముక్తేశ్వరం ప్రధాన పంట కాలువకు చేర్చి కొంత స్థలం సేకరించి, భక్తులు, దాతల విరాళాలతో ఆలయం నిర్మించారు. అప్పటి నుంచీ ఇది కోనసీమ శబరిమల క్షేత్రంగా శోభిల్లుతోంది. అదే ఏడాది నుంచి ఆ ఆలయ కమిటీ, అయ్యప్ప భక్తుల భిక్ష కమిటీ ఆధ్వర్యాన ఈ ఉచిత భిక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఆలయంలో ఏటా మండల దీక్ష భక్తులకు 41 రోజుల పాటు మధ్యాహ్న భోజనం ఉచితంగా వడ్డిస్తున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ సుమారు 300 మంది అయ్యప్ప మాలధారులు ఇక్కడ భిక్ష స్వీకరిస్తున్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ముగ్ధులైన పలువురు భక్తులు, దాతలు వివిధ రూపాల్లో సహకరిస్తున్నారు.

సండే స్పెషల్

- అమలాపురం ఈదరపల్లి కోనసీమ మహాశాస్త అయ్యప్పస్వామి ఆలయం వద్ద విజయ దశమి నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యాన దాతల సహకారంతో ఉచిత భిక్ష ప్రారంభం కానుంది. ఇక్కడ ప్రతి రోజూ సుమారు 1,500 నుంచి రెండు వేల మంది వరకూ అయ్యప్ప భక్తులు భిక్ష స్వీకరిస్తారు.
- మండపేట అయ్యప్పస్వామి ఆలయం వద్ద సేవా ఫౌండేషన్, దాతల ఆధ్వర్యాన దశమి నుంచి ఉచిత భిక్ష నిర్వహించనున్నారు. ఇక్కడ సుమారు 1,500 మంది అయ్యప్ప మాలధారులు భిక్ష స్వీకరిస్తారు.
- ముమ్మిడివరం శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ప్రతి రోజూ సుమారు 400 మంది అయ్యప్ప మాలధారులకు భిక్ష సమకూరుస్తారు.
- రామచంద్రపురంలో అయ్యప్ప మాలధారుల కోసం ప్రత్యేకంగా అయ్యప్ప ఉచిత అన్న సమారాధన ఆశ్రమమే ఏర్పాటు చేశారు. ఇక్కడ ఏటా మండల దీక్ష చేపట్టే భక్తులకు ఉచిత వడి, భిక్ష ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజూ సుమారు 200 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరిస్తారు.
- కాజులూరు మండలం శీల గ్రామంలోని అయ్యప్ప ఆశ్రమంలో సుమారు 300 మందికి వడి, భిక్ష వడ్డిస్తారు.
- ఇవే కాకుండా పలుచోట్ల అయ్యప్ప భక్తులు వ్యక్తిగతంగా అయ్యప్ప పీఠాలు ఏర్పాటు చేయడంతో పాటు అక్కడకు వచ్చే వారందరికీ భిక్ష ఏర్పాటు చేస్తున్నారు.

అదృష్టంగా భావిస్తున్నాం..



అయ్యప్ప మాలధారులకు ఉచిత అన్నప్రసాదం వండి, వడ్డించే కార్యక్రమం ఏటా నిరాటంకంగా సాగుతోంది. స్థానికంగా ఇంట్లో మడిగా భిక్షకు అవకాశం లేని అనేక మంది మాలధారులకు, ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి రీత్యా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే స్వాములకు అన్నప్రసాదం అందజేయడం అదృష్టంగా భావిస్తున్నాం.

– మట్టా బాబ్జీ, అయ్యప్పస్వామి ఆలయ ఇన్‌చార్జి, వాడపాలెం, కొత్తపేట మండలం

తోడైన దాతల సహకారం



అయ్యప్ప స్వాముల అన్నప్రసాద సేవలో ఎనిమిదేళ్లుగా తరిస్తున్నాం. ఈ ఉచిత భిక్ష కార్యక్రమాన్ని తొలుత ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ప్రారంభించాం. తరువాత దాతల సహకారం తోడైంది. సహకరిస్తున్న అయ్యప్ప భక్తులు, దాతలందరికీ కృతజ్ఞతలు.

– వరగన వరబాబు, కమిటీ సభ్యుడు, వాడపాలెం, కొత్తపేట మండలం



కొత్తపేట మండలంలోని వాడపాలెం అయ్యప్పస్వామి ఆలయం

కిక్కిరిసిన అప్పనపల్లి



బాలబాలాజీ స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

మామిడికుదురు: శ్రీనివాసా.. శ్రీవేంకటేశా అంటూ ఆ బాల బాలాజీ స్వామిని భక్తులు మనసారా కొలిచారు. శనివారం అప్పనపల్లి బాలాజీ స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. దీంతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. తెల్లవారు జాము నుంచే పవిత్ర వైనతేయ గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ముడుపులు, మొక్కుబడులు సమర్పించుకున్నారు. ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి కోరిన కోర్కెలు నెరవేర్చాలని స్వామిని వేడుకున్నారు. స్వామివారికి వివిధ సేవల ద్వారా రూ.1.62 లక్షల ఆదాయం వచ్చింది. లడ్డూ ప్రసాదం, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.99,195, నిత్యాన్నదానానికి రూ.63,383 విరాళాలుగా సమకూరాయి. 2,039 మంది స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. ఆలయ ఈఓ జి.శ్రీదేవి, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ట్రస్టు బోర్డు సభ్యులు కొమ్ముల సూరిబాబు, చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

'దసరా'లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

రాయవరం: దసరా పండగను పురస్కరించుకుని ప్రభుత్వం శనివారం నుంచి ఈ నెల 24 వరకూ సెలవులు ప్రకటించిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.కమలకుమారి తెలిపారు. ఈ సెలవు రోజుల్లో విద్యార్థులకు ఎటువంటి తరగతులూ నిర్వహించరాదన్నారు. అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలకు 24వ తేదీ వరకూ సెలవులుగా పరిగణించాలని, క్రిస్టియన్ మైనార్టీ పాఠశాలలకు 21 నుంచి 24 వరకు దసరా సెలవులు ప్రకటించినట్లు వివరించారు. ఈ రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తరగతులు నిర్వహించరాదని, ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరిస్తే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారులు తమ పరిధిలోని పాఠశాలల్లో తరగతులు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

చిద్విలాసా... శ్రీవేంకటేశా

- భక్తులతో శోభిల్లిన వాడపల్లి
- ఒక్కరోజే రూ.37.30 లక్షల ఆదాయం



వెంకన్న ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం: చిద్విలాసా.. శ్రీవేంకటేశా.. అంటూ ఆ స్వామివారిని భక్తజనం కొలిచింది. కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి ఆలయం శనివారం గోవింద నామస్మరణతో మార్మోగింది. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 40 వేల మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఏడు శనివారాల నోము ఆచరించిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. పరిసర గ్రామాల నుంచి ప్రజలు కాలినడకన వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆ వేంకటేశ్వర స్వామిని కమలాలు, దానిమ్మ పండ్లు, ప్రత్యేక పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజన మంత్రపుష్పం, పుణ్యాహవాచనం తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు చేశారు. ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన జరిగింది. శనివారం స్వామివారికి ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద విరాళాలు, సేవలు, లడ్డూ ప్రసాదం విక్రయం, విరాళాల ద్వారా రూ.37,30,203 ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. ఆలయం వద్ద ట్రాఫిక్ పెరగడంతో ఎస్సై కిరణ్‌కుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

శక్తిరూపిణీ... శరణు శరణు

- నేటి నుంచి ద్రాక్షారామలో దసరా ఉత్సవాలు
- మాణిక్యాంబకు విశేష అలంకరణలు



ద్రాక్షారామ మాణిక్యాంబా అమ్మవారు

రామచంద్రపురం రూరల్: అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం నుంచి దసరా మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ వివరాలను శనివారం ఆలయ ఈఓ పితాని తారకేశ్వరరావు విలేకరులకు తెలిపారు. ఆదివారం ఉదయం 7.15 గంటలకు కలశ స్థాపనతో ఉత్సవాలకు శ్రీకారం చుడతామన్నారు. ఆలయ చరిత్రలో తొలిసారిగా అమ్మవారికి ఈ ఏడాది దసరా మహోత్సవాల్లో భాగంగా విశేష అలంకరణలు చేస్తామన్నారు. ఆదివారం బాలాత్రిపుర సుందరీ దేవిగా, 16న గాయత్రీదేవిగా, 17న అన్నపూర్ణాదేవిగా, 18న మహాలక్ష్మీ దేవిగా, 19న మహా చండీదేవిగా, 20న సరస్వతీదేవిగా, 21న లలితా త్రిపుర సుందరీదేవిగా, 22న దుర్గాదేవిగా, 23న మధ్యాహ్నం 12 గంటల వరకూ మహిషాసురమర్దినిగా, మధ్యాహ్నం 3 గంటల నుంచి రాజరాజేశ్వరీదేవిగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించనున్నారు. 20న మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని మాణిక్యాంబా అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులచే సామూహిక సరస్వతీ పూజ చేయిస్తారు. చిన్నారులకు పూజలో ఉంచిన కలాలు, పుస్తకాలు పంపిణీ చేయనున్నారు. రోజూ సాయంత్రం 6 గంటలకు సామూహిక లక్ష కుంకుమార్చన, సువర్ణ పుష్పార్చన, విశేష పరిమళ పుష్పార్చన, సప్త హారతులు ఉంటాయని ఈఓ తెలిపారు.

గౌడ, శెట్టిబలిజ సామాజిక వర్గీయులకు అగ్రాసనం

వైఎస్సార్ సీపీ ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి



సమావేశంలో ఎంపీలు మిథున్‌రెడ్డి, బోస్, భరత్‌రామ్, మంత్రి వేణు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు

రాజమహేంద్రవరం సిటీ: గౌడ, శెట్టిబలిజ సామాజిక వర్గీయులకు వివిధ పదవుల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇచ్చారని వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి చెప్పారు. రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఆయన శెట్టిబలిజ, గౌడ నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లి సుభాష్ చంద్రబోస్‌కు రాజ్యసభలో, కుడుపూడి సూర్యనారాయణరావు, కవురు శ్రీనివాసరావులకు సీఎం శాసన మండలిలో పదవులు ఇచ్చారన్నారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన మార్గాని భరత్‌రామ్‌కు లోక్‌సభ సభ్యునిగా అవకాశం కల్పించారన్నారు. చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను మంత్రిని చేశారని వివరించారు. శెట్టిబలిజ సామాజిక వర్గీయుల భవిష్యత్ కోసం జగన్ అనేక సంక్షేమ పథకాల రూపంలో సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. సీనియర్ నాయకుడు పాలిక శ్రీను మాట్లాడుతూ ఎంపీ భరత్‌రామ్ సహకారంతో ప్రతి గ్రామంలో శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు అనుమతి ఇప్పించాలని కోరారు. గౌడ శెట్టిబలిజ వర్గీయులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించినందుకు ఈ జాతి వైఎస్సార్ సీపీకి రుణపడి ఉంటుందన్నారు. పార్లమెంట్ పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు, రాష్ట్రంలో నాలుగు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్ రామ్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, రాజమహేంద్రవరం సిటీ కోఆర్డినేటర్ గూడూరి శ్రీనివాసరావు, వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ వైద్య పరిశోధనలకు ప్రయోగశాల

కోనసీమలో గ్లోబల్ నెక్ట్స్ జెన్ మెడికేర్ కంపెనీ సర్వే



రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావుతో అంతర్జాతీయ వైద్య నిపుణుడు డాక్టర్ ఆనంద పద్మనాభన్ రాఘవాచారి అయ్యంగార్

సాక్షి, అమలాపురం: భవిష్యత్ వైద్య పరిశోధనలకు అనువుగా జిల్లాలో వంద ఎకరాల్లో ప్రయోగశాల ఏర్పాటుకు చెన్నైకి చెందిన ఇన్ గ్లోబల్ నెక్ట్స్ జనరేషన్ మెడికేర్ కంపెనీ ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఆ సంస్థ చైర్మన్, అంతర్జాతీయ వైద్య నిపుణుడు డాక్టర్ ఆర్.ఆనంద పద్మనాభన్ రాఘవాచారి అయ్యంగార్ శనివారం కోనసీమలో పర్యటించారు. ఆయనతో పాటు అదే సంస్థకు చెందిన మరో ప్రముఖ వైద్యుడు ప్రసన్న కూడా ఉన్నారు. 30 ఏళ్లుగా హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకునిగా పనిచేసిన అయ్యంగార్ కోనసీమ జిల్లాలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో మెడికల్ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఆయన కోనసీమలోని పలు ప్రాంతాలలో సర్వే చేపట్టారు. అయ్యంగార్ స్థానిక ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావుకు బాల్య మిత్రుడు. ఎమ్మెల్సీ సూర్యనారాయణరావుతో పాటు వారు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌ను శనివారం కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద పద్మనాభన్ మాట్లాడుతూ పాము కాటు బాధితులు కోనసీమలో అధికంగా ఉన్నారని, ఇప్పుడున్న మందులతో అత్యంత విషతుల్య పాము కాట్ల నుంచి రక్షించలేమని అభిప్రాయపడ్డారు. పాము కాటు నుంచి రక్షించే మందులు తయారు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, వీటిని ఉచితంగా అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.



భారీగా చిక్కిన టేకు చేపలు


మత్స్యకారులకు చిక్కిన టేకు చేపలు

కాకినాడ రూరల్: సముద్రంలో టేకు చేపలు అరుదుగా లభిస్తుంటాయి. కాకినాడ కుంభాభిషేకం వద్ద మత్స్యకారుల వలకు శనివారం ఇవి భారీగా చిక్కాయి. సాధారణంగా 5 కిలోల నుంచి 30 కిలోల వరకూ లభ్యమయ్యే ఈ టేకు చేపలు 50 కిలోల బరువు ఉండటం విశేషం. వీటిని హోరాలో విక్రయించేందుకు ఓ వ్యాపారి కొనుగోలు చేశారు. కిలో రూ.120 నుంచి రూ.160 వరకూ ధర పలికింది.

పాదగయ క్షేత్రంలో పిండ ప్రదానాలు

వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు

పిఠాపురం: మహాలయ అమావాస్య సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రమైన పిఠాపురం పాదగయలో శనివారం పిండ ప్రదానాలు చేయడానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాష్ట్రంలో శైవ క్షేత్రాల్లో ఒకటైన పాదగయకు ప్రత్యేకత ఉంది. గోదావరి పుష్కర కాలంలో విశేషంగా ఒడిశా రాష్ట్రం నుంచి ఒడ్డర్లు కనీసం ఇంటికి ఒకరైనా వచ్చి రాజమహేంద్రవరం గోదావరిలో స్నానం మాత్రమే చేసి పిఠాపురంలో ఈ పాదగయ క్షేత్రంలో పిండ ప్రదానం చేయడం తరతరాలుగా ఆచారంగా వస్తుంది. ఇక్కడ చేసే పిండ ప్రదానం నేరుగా గయాసురుని పాదాల ద్వారా పితృ దేవతలకు చేరుతుందనే నానుడి ఉండడంతో దేశ విదేశాల నుంచి భక్తులు ఇక్కడకు పిండ ప్రదానాలు చేయడానికి వస్తుంటారు. దీంతో మహాలయ అమావాస్య సందర్భంగా పాదగయ క్షేత్రంలో శనివారం ఒక్క రోజే సుమారు 2 వేల మంది పిండ ప్రదానాలు జరిగాయని అధికారులు తెలిపారు. ఈ మేరకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


పాదగయలో పిండ ప్రదానాలకు వచ్చిన భక్తులు






గంజాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్టు

కాకినాడ క్రైం: కాకినాడ బస్టాండ్ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద గంజాయిని తమ ప్రాంతానికి తరలించేందుకు యత్నిస్తున్న నలుగురు తమిళులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కాకినాడ సెబ్ సౌత్ స్టేషన్ పరిధిలో జరిగిన తనిఖీలలో నిందితులు పట్టుబడ్డారు. వారి నుంచి 28 కిలోల గంజాయితో పాటు నగదు, రెండు కీపాడ్ ఫోన్లు, రెండు స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సహా స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.1.80 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఆలయ శిఖరాన అబ్బురం

కాకినాడ రూరల్: మలి సంధ్య వేళ సూర్యభగవానుడి కిరణాలు కనువిందు చేశాయి. మబ్బుల మధ్యలో ఎర్రని, సింధూరం, నలుపు వర్ణాల నడుమ సూర్యుడు పడమర దిక్కున అస్తమిస్తూ ముచ్చట గొలిపాడు. సర్పవరంలోని పురాతన ప్రసిద్ధి గాంచిన రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణ స్వామి ఆలయం వద్ద గోపురంపై సుదర్శన చక్రాన్ని తాకుతున్నట్లు కనిపించిన సూర్య కిరణాలు భక్తులను పరవశింపజేశాయి. శుక్రవారం సాయంత్రం ఈ చిత్రాన్ని ఓ భక్తుడు తన ఫోన్‌లో బంధించాడు.


ఆలయ గోపురం శిఖర సుదర్శన చక్రాన్ని తాకినట్టుగా సూర్యుని కాంతులు

నేటి నుంచి రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు


ఫెన్సింగ్ పోటీలకు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న వివిధ జిల్లాల క్రీడాకారులు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): కాకినాడ శుభం కాపు కల్యాణ మండపంలో ఆదివారం నుంచి రాష్ట్ర స్థాయి యూత్, సీనియర్స్ ఫెన్సింగ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి జిల్లా ఫెన్సింగ్ సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పోటీల నిమిత్తం కల్యాణ మండపంలో ఫెన్సింగ్ పిస్టలు 10 ఏర్పాటు చేశారు. 13 జిల్లాల నుంచి 333 మంది క్రీడాకారులు హాజరుకాగా, ఇందులో 150 మంది మహిళలు, 200 పురుషులు ఉన్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన మహిళలకు డీఎస్ఏలో, పురుషులకు కాపు కల్యాణ మండపంలో వసతి కల్పించారు. యూత్, సీనియర్ విభాగాల్లో ఈ పోటీలు జరగనున్నాయి. శనివారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ ప్రక్రియను రాష్ట్ర సంఘ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కార్యదర్శి జీఎస్‌వీ కృష్ణమోహన్, జిల్లా అధ్యక్షుడు సింహాద్రి పవన్ వికాస్, కార్యదర్శి ప్రకాష్ పాల్గొన్నారు.



కాలువలో పడి యువకుడి మృతి


జుత్తిగ పోశియ్య మృతదేహం

గోపాలపురం: తాడిపూడి కాలువలో పడి ఓ యువకుడు మృతి చెందినట్లు ఏఎస్సై కె.శోభనాద్రి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెం గ్రామానికి చెందిన జుత్తిగ పోశియ్య (30) తన స్నేహితులతో కలసి గోపాలపురం మండలం పెద్దాపురం తాడిపూడి కాలువలో ఈత కొట్టడానికి వెళ్లాడు. రెండు సార్లు గట్టుపై నుంచి కాలువలోకి దూకాడు. మూడోసారి దూకిన పోశియ్య కాలువలో కొట్టుకుపోయాడు. గజ ఈతగాళ్ల సాయంతో పోశియ్య మృతదేహాన్ని బయటకు తీయించినట్లు ఏఎస్సై తెలిపారు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు. అతని అన్నయ్య హరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

కవల కపిల దూడల జననం


కవల కపిల దూడలతో రైతు వెంకట్రావు

రాయవరం: సాధారణంగా ఆవు లేకుంటే, గేదెకు ఒక దూడ జన్మించడం జరుగుతుంది. రాయవరం మండలం లొల్ల గ్రామానికి చెందిన రైతు బులుసు వెంకట్రావుకు చెందిన ఆవు ఒకే ఈతలో రెండు దూడలకు జన్మనిచ్చింది. ఒంగోలు జాతికి చెందిన ఈ ఆవుకు రెండు కపిల గిత్తలు జన్మించడం పట్ల రైతు వెంకట్రావు ఆనందానికి అవధులు లేవు. కపిల గిత్తలను చూసేందుకు పలువురు ఆసక్తిగా తరలివచ్చారు. సర్పంచ్ చాట్రాతి జానకిరాంబాబు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చేవా సత్యనారాయణ తదితరులు కపిల దూడలను పరిశీలించారు.

కౌశల్ క్విజ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


కౌశల్ క్విజ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాకినాడ జిల్లా డీఈఓ నాగమణి తదితరులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): కౌశల్ 2023 క్విజ్ పోటీలను విజయవంతం చేయాలని కాకినాడ డీఈఓ జి.నాగమణి సూచించారు. శనివారం స్థానికంగా తన చాంబర్‌లో క్విజ్ పోటీలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ఈ పోటీల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 8 నుంచి 10వ తరగతుల విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థుల వివరాలు నవంబర్ 5వ తేదీలోగా నమోదు చేసుకోవాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ప్రతిభ చూపిన వారికి నగదు బహుమతితో పాటు రాష్ట్ర స్థాయి ప్రతిభావంతులకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డుల ప్రదానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినిల్, బాలల సైన్స్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.





సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

■ అమలాపురంలో ప్రముఖ ద్విచక్ర కంపెనీ యొక్క మోటారుసైకిల్ 2021 & 2022 సం॥ బ్రాండ్ న్యూ వెహికల్స్. ఆకర్షణీయ డిస్కౌంట్ గలదు. V.Raja Purushotham. ✆ : 92466 35123 [R-1171042]

Education

■ Join M.Com, MA English, MA Social work, PLNM Degree College. Opp: ANU. Ladies with 60% / Above 80% get Free Discount. 9177408565 / 9642656449 [G-781723]

■ Spot Adm: B.Com, B.A, B.B.A PLNM Degree College. Opp: Acharya Nagarjuna University Ladies with 60%/Above 80% Get Free Discount. 9177408565 / 9642656449 [G-781724]

Real Estate

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388 [G-1154]

FLAT FOR SALE

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

■ కలెక్టర్ ఆఫీస్‌కి 1 కి.మీ. 4 లైన్ల సమీపంలో న్యూ 1st ఫ్లోర్ 2 BHK (1170 Sft), 5th ఫ్లోర్ 2 BHK (1100 Sft), సౌత్ ఫేస్ ఫ్లాట్స్ @ లంక నారాయణ పాత్రుడు రెసిడెన్సీ, ఇంద్రపాలెం, కాకినాడ. రెడీ టూ ఆక్యుపై. కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, R.O వాటర్. బ్యాంకు లోన్ సౌకర్యం. ఫోన్ : 96423 22333 [V-2194]

HOUSE FOR SALE

■ కాకినాడ, ఇంద్రపాలెం విద్యానగర్ నందు 1.35 Cr. విలువ గల డూప్లెక్స్ హౌస్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 96528 47891 [R-1956]

BUILDING FOR SALE

■ కాకినాడ సర్పన్ననగర్ గురుమూర్తి వారి వీధి డోర్ నెం.66-2-7/A SouthEastCorner ఇండివిద్యూవల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 195 చ॥గ. పి.దుర్గాప్రసాద్ 9948445622, 9885765395 [C-1187934]

LAND FOR SALE

■ కాకినాడ తూరంగి బైపాస్ రోడ్‌లో కొవ్వూరు వద్ద NH-216 కి ఇరుప్రక్కల 7 ఎకరాలు, 2 ఎకరాలు వరి భూమి అమ్మకమునకు కలదు. ✆ : 92461 99099 [R-156]

■ సామర్లకోట RAK సిరామిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న ఏడిబి రోడ్ నుండి 2వ బిట్ 5.21 ఎకరాల భూమి (జగ్గమ్మ గారి పేట నందు) అమ్మకమునకు కలదు. ✆ : 92461 99099 [R-165]

■ కాజులూరు మండలం, తనుకువాడ గ్రామంలో రోడ్డుకు చేర్చి 2 ఎకరాలు పంట పొలం అమ్మకమునకు కలదు. సంప్ర: 9701379170, 9491438548 [G-7755]

SITE FOR SALE

■ కాకినాడ, రామేశ్వరం నందు ఈస్ట్ ఫేసింగ్ 280 చ॥గ॥ ల ఇంటి స్థలం అమ్మబడును. సంప్రదించండి. ✆ : 83280 42022, 86392 14152 [R-15648]

■ గజం 12,500/-లకే కాకినాడలో గుడాలే అవుట్ స్థలములు అమ్మబడును. (రామేశ్వరం - కొత్తూరు) సంప్రదించండి. ✆ : 99593 12379 Si [R-1171778]

■ దివాన్ చెరువు ఆటోనగర్ ఎదురు హైవే ఆనుకుని వెంచర్ నందు 45x80 దక్షిణ పడమర రోడ్డు, 400 గజములు స్థలం అమ్మకం. ✆ : 98494 37799, 93979 82299 [R-4667]



తోట అమ్మకం

■ అమలాపురం దగ్గర్లో అయినవిల్లి మండలం, పాటిలంకలో 10 ఎకరాల కొబ్బరితోట, రెండు ఫ్రీ కరెంటు మోటార్స్‌తో పూర్తి ఆదాయం ఇచ్చే కొబ్బరితోట అమ్మకానికి కలదు. ✆ : 94401 02441, 89048 53787, 86395 94688 [R-1171022]

PLOT FOR SALE

■ అనపర్తి సావరం & గ్రామంలో E/F "6 సెంట్లు" ఖాళీ స్థలం ఏకమొత్తంగా లేదా విడిగా అమ్మకము మరియు సోమేశ్వరం గ్రామంలో E/F 4 1/2 సెంట్లు స్థలంలో ఇల్లు అమ్మకం. సెల్ : 90144 68992 [R-168]

■ కాకినాడ, భానుగుడి 80 అ॥లు మిలట్రీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్ సిటీ 80 అ॥లు రోడ్డులో E/F కమర్షియల్ స్థలములు, శ్రీరామ్‌నగర్, శ్రీనగర్, మాధవనగర్‌లలో కలవు. P.A.స్వామి. సంప్ర॥ 98481 07949 [R-101]

■ నిడదవోలు సంజీవయ్య నగర్, రోడ్ నెం. 3లో పడమర ఫేసింగ్‌తో 220 చ.గ.లు ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ ✆ 73820 13156 [B-430]

■ RJY Airport రోడ్‌కి దగ్గరగా 140 Sqyds Plot 11,20,000/-, 40 ft Roads. 75 % లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 83418 54747, 96663 79497 [V-5940]

■ రాజమండ్రి ఎయిర్ పోర్టుకి దగ్గరలో గల బూరుగుపూడి గ్రామానికి చేర్చి ఫాం హౌసెస్ & ఫాం ల్యాండ్స్ అమ్మకానికి కలవు. వివరాలకు సంప్రదించండి. డైరెక్ట్ ఓనర్. Ph : 94932 22215 P [V-2196]

■ కాకినాడ ఈస్ట్ పాయింట్ కాలనీనందు (సురేష్ నగర్, శశికాంత్ నగర్‌ల నుండి VS Lakshmi College కి గల 100 Feet రోడ్డుకు) తూర్పు వైపు 33 అడుగుల సి.సి రోడ్ ఆనుకుని నూతనంగా నిర్మించిన పార్క్ ఎదురుగా, ఆదిత్య నర్సింగ్ కాలేజీకి ముందు సౌత్ ఫేసింగ్ 266.66 చ॥గ॥ల చొప్పున 5 స్థలములు అమ్మకమునకు కలవు. ✆ : 92461 99099 [R-164]

TO-LET

■ రాజమండ్రి, దానవాయిపేట బైపాస్‌రోడ్‌కు చేర్చి ఉన్న బిల్డింగ్‌లో 3 అంతస్తులు హాస్పిటల్స్ కొరకు అద్దెకు ఇవ్వబడును. ఒక ఫ్లోర్ 3,800 చ॥ అడుగులు. వివరములకు ✆ : 94416 49955 [R-130]

■ రాజమండ్రి, కొంతమూరు హైవేకి దగ్గరలో 2000 గజాలు స్థలంలో 40x80 షెడ్డు 3Phase కరెంటుతో అద్దెకు కలదు. ఫ్యాక్టరీ, & ఇతర వ్యాపారాలకు ఉపయోగపడును. 7989947724, 9397904569 [C-1187933]

Services

■ వ్యక్తిగత వ్యవసాయ భూములకు పర్సనల్ రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మొదలగు వారికి ఆర్థిక సలహాలు మరియు సహాయం చేయబడును. సంప్ర: Ph: 7997441253 [H-788392]

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-6230]

BUSINESS OFFER

■ ప్రముఖ ఇంజిన్ ఆయిల్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ / డీలర్స్ కావలెను. సంప్రదించండి. ✆ : 96633 63813 & 79950 63813 [R-109]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710 [HA-41395]

■ My City కంపెనీ ద్వారా వ్యాపార అవకాశం. మోర్, బిగ్ బాస్కెట్‌లలో నిత్యావసర వస్తువులు కొనండి కొనిపించండి. ప్రతిరోజు ఆదాయం పొందండి. మహిళలకు అవకాశం.8688842188 [G-1159]

Wanted

■ అనపర్తిలో పనిచేయుటకు "సెక్యూరిటీ గార్డులు" కావలెను. 8 గంటల డ్యూటీ, జీతం : రూ.11,000/-. సంప్రదించండి. ✆ : 83744 35895, 88857 68111 [R-167]

■ సిద్ధార్థ చిల్డ్రన్స్ క్లినిక్ నందు NICU లో పనిచేయుటకు ANM/GNM చేసిన అనుభవం ఉన్న నర్సులు కావలెను. కాకినాడ. సెల్ : 94406 94269 [R-166]

■ మనరాజమండ్రిలో స్థాపించబడిన Ed-Tech కంపెనీలో పని చేయుటకు Sales Executives కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ + ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడగలగాలి. జీతం : 18 to 25 వేలు + ఇన్సెంటివ్ ✆ : 94419 12829 [R-129]

■ హిందీ మాట్లాడగలిగి, Excel లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ఆఫీస్‌లో పనిచేయడానికి ప్లంబింగ్, ఎలక్ట్రికల్‌పై అవగాహన కలవారు కావలెను. అనుభవాన్ని బట్టి జీతం. రాజమండ్రి లోకల్ వాళ్ళకు ప్రాధాన్యత. ✆ : 7416162122 [R-128]

■ Wanted: Male Cashier, Minimum Experience 3 Years, The Raymond Shop, Kotagummam, Rajahmundry [R-6208]

■ బజాజ్ లైఫ్ : కాకినాడలో నియామకాలు, అర్హత: డిగ్రీ. వయస్సు : 30-45 Yrs. ప్రైవేట్ స్కూల్ టీచర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అవకాశం కలదు. ✆ : 92466 00234 [R-159]

■ రాజమండ్రిలో దస్తావేజులు టైపింగ్ చేయుటకు అనుభవం ఉండి తెలుగు అనుఫాంట్ టైపింగ్, ఇంగ్లీషు టైపింగ్ చేయగల డిటిపి ఆపరేటర్ కావలెను. ✆ : 98494 20405, 99491 04071 [R-4665]

■ రాజమండ్రి - దానవాయిపేటలో HDFC బ్యాంకు దగ్గరగా గల మా సంస్థనందు పని చేయుటకు 10th ఆపై విద్యార్హత గల స్త్రీ/పు కావలెను. ఇంటర్వ్యూకై సంప్ర॥ ✆ : 93989 88851 & 8297857267 [R-124]

■ కాకినాడలో సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, జీతం 12 వేలు, రాజమండ్రిలో సెక్యూరిటీ గార్డులు, జీతం 10 వేలు, డ్యూటీ 9 గంటలు. ✆ 83747 78269 [B-442]

■ SL హోం కేర్ వైజాగ్ & Hydఇండ్లలో ముసలి వాళ్ళను,మంచాన ఉన్నరోగుల దగ్గర24గం.ఉండి పనిచేయుటకునర్సులు,కేర్‌టేకర్లు(స్త్రీ/పు)కావలెను. ఫ్రీ భోజనం+వసతి+జీతం. 8125817240. [T-1959]

■ కష్టతర్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 13,000-35000/- ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7993583999. [HA-727]

■ ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561 [B-447]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ టైమ్ లో పార్ట్‌టైం/ఫుల్ టైం వర్క్ చేస్తు 15,000/- ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 7207776136 [G-481]

■ హైదరాబాద్‌లో ఇంటిలో పనిచేయుటకు జంట (భార్య,భర్త) పని మనుషులు కావలెను. ఉచితంగా వసతి కల్పించబడును. ఆకర్షణీయమైన జీతం. ✆ 83286 09240, 94400 35395 [B-1206045]

■ రాజమండ్రి, తణుకులో Ex. సర్వీస్‌మెన్ 16 మంది కావలెను. 8 గం॥ డ్యూటీ, PF & ESI, వీక్లీ ఆఫ్ కలదు. జీతం : 20,000/- ✆ 95818 58667 [B-1206683]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ: 16k. Ph: 9640648899/ 9640528899 [HA-711]

■ హైదరాబాద్- ఇంట్లో ఉండి వంటపని చేయుటకు అనుభవం కలిగి ఉత్సాహవంతురాలైన 35 లోపు ఏబాదరబందీ లేని స్త్రీ కావాలి. ఫోన్ : 9581130909 [H-781294]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ పర్సన్స్ మరియు టెలీకాలర్స్ కావలెను. ఫోన్ : 90002 54494, 95425 55515 [V-2201]

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214 [B-1068134]

■ శ్రీ పాండురంగ మెగా ఐస్‌క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు) లో ప.గో.జిల్లా, పాలకొల్లు టౌన్‌లో పనికి హెల్పర్స్ యువకులు కావలెను. వయస్సు 30 సం॥లోపు జీతం, వసతి+భోజనం +టిఫిన్ +టీ ఫ్రీ. సంప్ర: 9346621376 [P-779403]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ రామకృష్ణ గ్రూపు, విజయవాడ, హైదరాబాద్ కొరకు లైట్ / హెవీ లైసెన్సు గల 10th P/F 20-30 సం.ల డ్రైవర్లు కావలెను. భో+వ+ జీ: 20,000/- ✆ 94916 51122, 94918 21122 [B-1206741]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221745]

■ రామకృష్ణ ఓల్డేజి హోం (AP.No.1) విజయవాడ, హైదరాబాద్ మా ఓల్డేజి హోం లో వంట చేయుటకు వంట మాస్టర్లు కావలెను. భోజనం+వసతి+ జీతం. ✆ 94406 71190 [B-1206742]

■ ఆటోమొబైల్ నాలెడ్జ్ కలిగిన డిప్లమో / గ్రాడ్యుయేట్ పురుష అభ్యర్థి కావలెను. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. సెల్ : 94909 98888 [R-103]

■ Wanted Male Academic Principals Qualification: Any Degree / PG, Age Limit 35 to 45years. Salary: 25,000/- to 30,000/- (Experienced Persons preferrable) and Male Marketing executives Qualification: Inter/Degree, Salary: 10,000/- to 12,000/- Age limit: 25 to 45years. working location: Master Minds College, Rajamundry. Contact: 92487 33370 [G-4727]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.